క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



బోధన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు అన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సాలూర మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ నేతృత్వంలో సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్–4 పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై మచ్చేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ యువకులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడి గ్రామ యువకులను ఉత్సాహపర్చారు. టోర్నీ నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్‌ను రూరల్ సీఐ అభినందించారు. నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శిక్షణ ప్రారంభం



మాక్లూర్: జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అడవి మామిడిపల్లిలో సమతా సైనిక్‌దళ్ శిక్షణ శిబిరాన్ని జాతీయ నాయకులు సంజయ్ బోధి కస్తూరి, ప్రభాకర్ గుడ్‌పాలే ప్రారంభించారు. సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండారి రాములు నేతృత్వంలో రెండు రోజుల పాటు కొనసాగే శిక్షణలో మొదటి రోజు దళిత యువకులు తమను తాము రక్షించుకునే విధంగా పలు అంశాల్లో శిక్షణ తీసుకున్నారు. కార్యక్రమంలో తెడ్డు శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



రుద్రూర్: పొతంగల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ మందిరంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రధాన వీధుల గుండా పల్లకీ సేవ చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. శ్రీవారి భజనలు, సంకీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో శంకర్ పటేల్, వర్ని శంకర్, శేఖర్, తిలక్, అర్జున్, మహేందర్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



ఎడపల్లి: మండలంలోని ఠానాకాలన్‌లో శనివారం అయోధ్య బాలరామ ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రామసీత లక్ష్మణ, హనుమ మూర్తులను పల్లకిలో ఉంచి ప్రధాన వీధుల గుండా మంగళహారతులతో ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం ఎస్ఎస్‌కే సమాజ్, యువజన సమాజ్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించనున్నట్లు సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షత్రీయ కులస్తుల మహిళలు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని సభ్యులు కోరారు. పొతంగల్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఉదయం పది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



మాక్లూర్: మండల పరిధిలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం 32వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీడైరెక్టర్ (ఆర్వోసీ తెలంగాణ) టి యశ్వంత్‌రావు, పాఠశాల చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, విద్యార్థుల తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే రంగనాథుడు

- ముంపు గ్రామమైన జలాల్‌పూర్‌లో రంగనాథుని ఆలయం
- 13న గోదారంగనాథుల కల్యాణం



ఆలయంలో శయనిస్తున్న రంగనాథుడు



కొండపై ఉన్న రంగనాథుని ఆలయం

బాల్కొండ: ఎస్సారెస్పీ ముంపునకు గురైన బాల్కొండ మండలం జలాల్‌పూర్ శివారులో శ్రీరంగనాథుడు కోరిన కోర్కెలు తీర్చే భగవంతుడిగా ప్రసిద్ధి చెందాడు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఉండే శ్రీరంగం, శ్రీరంగ నాయకి అమ్మవారితో కొలువైన వైష్ణవ దివ్యక్షేత్రం మాదిరిగా ఈ ఆలయం జలాల్‌పూర్‌లోనే ఉందని పండితులు చెబుతున్నారు. కొండపై ఉన్న గుహలో రంగనాథుడు బండపై శయనిస్తున్న ఆకారంలో ఉంటారు. ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నిలిచే ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న కొండపై 300 ఏళ్ల క్రితం వెలిసిన దేవుడిగా ప్రసిద్ధి చెందుతున్నాడు. కొండపైన ఉన్న చెట్టుకు కాచే పువ్వులను రంగనాథుడిపై వేస్తే అవి కింద పడకుండ ఉంటే కోరిన కోర్కెలు తీరుతాయనేది భక్తుల నమ్మకం. కొండపై గణపతి, యాగశాల స్థూపం ఉన్నాయి.



గుహ ద్వారం గుండా ఆలయ మార్గం

నిత్య పూజలు..

గ్రామానికి దూరంగా ముంపునకు గురైన ప్రాంతంలో నున్న రంగనాథుడికి ప్రతి రోజు పూజలు నిర్వహిస్తా రు. అలానే ఉగాది ఉత్సవాలను ఆలయంలో వైభవంగా చేస్తారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా చేపడతారు. గ్రామానికి దూరంగ ఉన్నా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహిస్తారు.

సంక్రాంతి ముందు రోజు..

గోదాదేవి రంగనాథుని కల్యాణ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఈ నెల 13న సోమవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి ముందు రోజు గోదాదేవి రంగనాథుల కల్యాణ వేడుకలను నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున చేపడుతారు. మండలం నుంచే కాకుండ ఇతర మండలాల నుంచి కూడా భక్తులు స్వామి వారి కల్యాణానికి అధిక సంఖ్యలో వస్తారు.

దాతల సహకారంతో..

రంగనాథుని ఆలయ అభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిదని భక్తులు పేర్కొంటున్నారు. గత మూడేళ్లుగా ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. మూడేళ్ల క్రితం ధర్మశాల, గతేడాది ఏకశిల ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల అభివృద్ధితో పాటు గోదాదేవి రంగనాథుల కల్యాణానికి దాతల సహకారంఓ ఎంతో ఉంటుందోని భక్తులు పేర్కొంటున్నారు.

కుద్వాన్‌పూర్‌లో..



గోదారంగనాథ స్వామి ప్రతిమ

నందిపేట్: మండలంలోని కుద్వాన్‌పూర్‌లో గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవానికి ఆలయం ముస్తాబైంది. సోమవారం నిర్వహించే కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా శనివారం క్షీరన్నముతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. సోమవారం భక్తులకు అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు తెలిపారు.

స్వామికి నిత్యపూజలు



రంగనాథుడు కోరిన కోర్కెలు తీర్చే భగవంతుడిగా ప్రసిద్ధి చెందాడు. పూజకు ముందు, పూజల అనంతరం రంగనాథుడి రూపం మారుతుంది. అంత పవిత్రంగా ఉంటుంది. ఆలయంలో స్వామి వారికి నిత్యపూజలు జరుగుతుంటాయి. – వేణుగోపాల్, పండితుడు

దాతల సాయం మరువలేనిది



ఆలయ అభివృద్ధికి దాతల సాయం మరువలేనిది. ఆలయం మరింత అభివృద్ధి చెందుతోంది. కోర్కెలు తీర్చే ఇలావెల్పు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. గ్రామస్తులు విరాళాలు అందిస్తుంటారు. గోదాదేవీ రంగనాథుని కల్యాణం ఘనంగా నిర్వహిస్తాం. – మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం



ఎంపీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న మందుల బాలు



చిన్నారెడ్డికి నియామక పత్రం అందజేసున్న ఎమ్మెల్యే

ఆర్మూర్‌టౌన్/ డొంకేశ్వర్/ మాక్లూర్/ ఎడపల్లి: ఆర్మూర్ పట్టణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన పట్టణానికి చెందిన మందుల బాలుకు ఎంపీ ధర్మపురి అర్వింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శనివారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. డొంకేశ్వర్ మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా ని యామకమైన మగ్గిడి చిన్నారెడ్డికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. స్థానిక సంస్థల నేపథ్యంలో ఉత్సాహంతో పని చేయాలని, పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని చిన్నారెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించినందుకు నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని చిన్నారెడ్డి అన్నారు. బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని గుత్ప గ్రామానికి చెందిన సూర శ్రీకాంత్ నియామకం అయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు అందాయని శ్రీకాంత్ తెలిపారు. తనకు పదవి రావటానికి కృషి చేసిన పార్టీ పెద్దలకు శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఎడపల్లి బీజేపీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న కోల ఇంద్రకరణ్‌ను రెండోసారి నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్ పేర్కొన్నారు. తనను రెండో సారి నియమించిన పార్టీ నాయకత్వానికి ఇంద్రకరణ్ కృతజ్ఞతలు తెలిపారు.



సూరశ్రీకాంత్



కోల ఇంద్రకరణ్

క్యాలెండర్ల ఆవిష్కరణ



రుద్రూర్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

రుద్రూర్/ పెర్కిట్: రుద్రూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను సంఘ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మోత్కురి నారాయణ, గెంటిల సాయిలు, జి కార్తీక్, డి కిషన్, జంగం సత్యరాజ్, చిలుక నవీన్, అంకం దత్తు, జువ్వల పోతన్న, పిడుగు శంకర్, అచ్చుకట్ల నాగయ్య, టి విజయ్, గంగుల గంగాధర్, మోత్కురి లతేందర్, గెంటిల గంగాధర్, సాయినాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలం మగ్గిడిలోని అగ్గు స్వామి ఆశ్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వితం జీవన్, లవన్ కుమార్, కటిక శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, బద్దం రాజు పాల్గొన్నారు.



పెర్కిట్‌లో..

సాయిలుకు ఘన నివాళి



బోర్గాంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



బోధన్‌లో..

రెంజల్/ నందిపేట్: రెంజల్ మండలంలోని బోర్గాంలో ఎడపల్లి మండలం మంగల్‌పాడ్ గ్రామానికి చెందిన రైతు కూలీ సంఘం నాయకుడు సావులం సాయిలు వర్ధంతిని శనివారం నిర్వహించారు. సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ మండల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పుట్టి నాగన్న, ఒడ్డెన్న, నసీర్, పెద్దులు, గోపాల్, పోశెట్టి, పాష, లక్ష్మణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు. నందిపేట్ మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం సాయిలు వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కె గంగాధర్, అనంతరావు, రాజలింగం, గంగన్న, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

బోధన్/ ఎడపల్లి: బోధన్‌లో దోపిడి లేని సమాజం కోసం పోరాడి అమరుడైన రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు శావులం సాయిలు వర్ధంతి నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేశ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పడాల శంకర్, సీతారం, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో సాయిలు వర్ధంతి సభను సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గుమ్ముల గంగాధర్, హాస్యం రవి, శ్రీపతి, మల్లేశ్, హనుమాన్లు, కొండ్ర లక్ష్మణ్, చింతల పోశెట్టి, రెంజల్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పెర్కిట్: భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.12 వేలు ప్రకటించడాన్ని హర్షిస్తూ ఆర్మూర్ మండలం కోమన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార చంద్రమోహన్, చిన్నా రెడ్డి, తలారి రాకేశ్, నవీన్ రెడ్డి, లవన్ కుమార్, భూమా రెడ్డి, మహేందర్, చిన్నా రెడ్డి, ప్రవీణ్ గౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ మాజీ సర్పంచ్ సక్కారం అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట సుంకెట రవి, సుంకెట బుచ్చన్న, నిమ్మ రాజేంద్రప్రసాద్, ప్రదీప్, శ్రీను, పడిగెల ప్రవీణ్ రెడ్డి, గోపిడి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కాలనీవాసుల నిరసన



బాల్కొండ: మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో సెప్టింక్ ట్యాంకులు పగిలిపోయి దుర్వాసన వస్తోందంటు కాలనీ వాసులు శనివారం నిరసన తెలిపారు. జీపీ కార్యదర్శికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

రుద్రూర్: కోటగిరి మండలం సుద్దులంలో కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బీజేపీ కార్యకర్త గజానన్ యాదవ్ కుటుంబ సభ్యులకు శనివారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎముల నవీన్, హరికృష్ణ, జి జగదీశ్, శివకుమార్, సాయిలు, రోషన్, నీలేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని విద్యా హైస్కూల్‌లో శనివారం రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పుడమిరత్న విశిష్టసేవ అవార్డు అందుకున్న సామాజిక సేవకుడు పట్వారి తులసిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఖాందేశ్ శ్రీనివాస్, ప్రవీణ్ పవార్, పట్వారీ గోపికృష్ణ, జిందం నరహరి, సత్యం, గోనె శ్రీధర్, బేతు గంగాధర్, సభ్యులు కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ వితరణ

వేల్పూర్: మండల కేంద్రంలో జంబి హనుమాన్ ఆలయానికి కుమ్మరి రాజారపు లసుంబాయి స్మారకార్థంగా వారి కుమారులు మైక్‌సెట్‌ను శనివారం వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగెల రాధామోహన్, రాజారపు రాజన్న, లింగన్న, రాజేశ్వర్, రాజలింగం పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు



లిల్లిపుట్ పాఠశాలలో భోగి పండ్లతో పిల్లలను ఆశీర్వదిస్తున్న తల్లిదండ్రులు



నందిపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..



తొండాకూర్ ప్రైమరీ స్కూల్‌లో

పెర్కిట్/ డొంకేశ్వర్/ నందిపేట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. తల్లిదండ్రులు భోగి పండ్లతో పిల్లలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. డొంకేశ్వర్ మండలంలోని తొండాకూర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం సంక్రాతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషాధారణల్లో ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అకందజేశారు. విద్యార్థులతో కలిసి గాలి పటాలు ఎగురవేశారు. నందిపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థు లు బసవన్న, హరిదాసుల రూపంలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్, డైరెక్టర్ బండి రామాగౌడ్, మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



ఓబన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న సాయిబాబాగౌడ్



రెంజల్ మండలం సాటాపూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని స్థానిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, స్థానిక కౌన్సిలర్ ఖాందేష్ సంగీత పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఓబన్న తన తొమ్మిది వేల మంది సైనికులతో కలిసి బ్రిటిష్ వారిపై వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఓబన్న జీవిత చరిత్రను ప్రాథమిక విద్య పాఠ్య పుస్తకాల్లో ప్రచురించాలన్నారు. వడ్డె కులస్తులు నాయకత్వాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారం కోసం వివిధ స్థాయిల్లో నాయకులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాందేష్ సంతోష్, వనం శేఖర్, విజయ్ అగర్వాల్, మక్కల సాయినాథ్, కుల సంఘం సభ్యులు అల్లెపు రాజు, ఎల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్‌లో..

రెంజల్: సాయుధ పోరాట వీరుడు వడ్డె ఓబన్న జయంతిని రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో మండల వడ్డెర సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఎత్తరి సాయిలు, ప్రధాన కార్యదర్శి ఆటో శేఖర్, మాజీ సర్పంచ్ ఎఖార్ పాష, నితిన్, గిరి, గంగాధర్, చంద్రశేఖర్, రంగయ్య, గంగస్వామి, గురువయ్య, హన్మంతు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



కాల్‌పూర్‌లో చెక్కు అందజేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లిలో..

నందిపేట్/ కమ్మర్‌పల్లి: నందిపేట్ మండలంలోని కాల్‌పూర్ గ్రామానికి చెందిన మాలవత్ కిరణ్‌కు మంజూరైన రూ. 26వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు గాదారి నవీన్, జితేందర్, మోహన్, రఘు, మొగులన్న, తిరుపతి, రాజన్న, సిద్ధు, సంతోష్, చిన్న గంగారాం, లక్ష్మణ్, సాయన్న, నారాయణ, రాజేందర్, కిషన్, నల్లన్న పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన వెల్మాల గంగాధర్, దుంపల నర్సయ్య, ఎ తిరుపతి, జె ప్రసాద్‌రావు, ఎస్ గౌతమికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొంటికంటి నరేందర్, నాయకులు అహ్మద్ పాషా, సంత రాజేశ్వర్, రాజన్న, బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 10.40 పుష్ప-2(తెలుగు)-6.15
- స్క్రీన్-2 – గేమ్ ఛేంజర్(తెలుగు)-7.30 11.00 2.30 6.00 9.30
- స్క్రీన్-3– గేమ్ ఛేంజర్(తెలుగు)- 8.15 11.45 3.15 6.45 10.15
- స్క్రీన్-4 గేమ్ ఛేంజర్(తెలుగు)- 7.00 10.30 2.00 5.30 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.15 10.35 2.15 5.45 9.15
- స్క్రీన్-2 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50
- స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 గేమ్ ఛేంజర్(తెలుగు)-4.30 8.00 11.30 3.00 6.30 10.00
- స్క్రీన్-2 గేమ్ఛేంజర్(తెలుగు)- 5.30 9.00 12.30 4.00 7.30 11.00
- స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 5.10 8.40 12.10 3.40 7.10 10.40
- స్క్రీన్ -4 గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.00 7.30 11.00 2.30 10.25 పుష్ప-2(తెలుగు) - 6.00
- లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు) - 11.00 2.00 6.00 10.00
- దేవి గేమ్ఛేంజర్(తెలుగు)-11.00 2.00 6.00 10.00
- నటరాజ్ గేమ్ ఛేంజర్(హిందీ)-11.00 2.00 6.00 10.00
- విజయ్ పుష్ప-2 (తెలుగు)-10.30 2.15 6.10 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800